WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 330 శనివారం 11 -4-2026 | పేజీలు : 5 | వెల : 5-00




3లో

### లెబనాన్‌లపై దాడుల్లో పౌరుల మృతిపై

## భారత్ ఆందోళన

- దేశ ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం
- గల్ఫ్ దేశాలతో చర్చలకు కేంద్రమంత్రులు
- విదేశాంగ శృాఖ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడి

## 20న జగిత్యాలలో భారీ బహిరంగ సభ

ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెసిఆర్

కెసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న జీవన్

మాజీమంత్రులు కొప్పుల, ఎల్. రమణల వెల్లడి





### పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై

# కాంగ్రెస్ ఫోకస్

- పోలింగ్ తర్వాతే పార్లమెంటు సమావేశాలను పెట్టాలని లేఖ రాసినా పట్టించుకోలేదు
- ఎన్నికల ప్రక్రియ మధ్యలో సమావేశాల నిర్వహణ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమే
- అసెంబ్లీ ఎన్నికల తర్వాతే రెండు బిల్లులను పెట్టాలి.. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాలు.. జనగణన తర్వాతే డీలిమిటేషన్ చేయాలని డిమాండ్
- 15న ప్రతిపక్ష నాయకులతో ఖర్గే సమావేశం.. బిల్లులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచితే దక్షిణాదికి నష్టమేనని పునరుద్ఘాటించిన రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10**నవతరం**

: ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రయోజనాల కోసమే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు పేరిట నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందని మండిపడింది. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింకు పెట్టడం రాజ్యాంగబద్ధం కాదని స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాతే ఈ రెండు బిల్లులను ప్రవేశపెట్టాలని, లేకపోతే 'తీవ్ర పరిణామాలు' తప్పవని హెచ్చరించింది. ఎన్నికల తర్వాతే పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని, అది కూడా అఖిలపక్ష సమావేశంలో చర్చించిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసిం జన గణన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని తేల్చి చెప్పింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన 3 గంటలకుపైగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) శుక్రవారం ఢిల్లీలో సమావేశమైంది. పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,

## తల్లీకూతుళ్ల హత్య కేసులో పురోగతి

అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

భర్తే వారిని స్విమ్మింగ్ ఫూల్‌లో తోసేసి హత్య

ఆడపిల్లలు పుడుతున్నారని హత్యకు పన్నాగం



### రాష్ట్రపతి, ప్రధానులతో

## గవర్నర్ భేటీ



న్యూఢిల్లీ,**నవతరం**

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్



అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా

టీచర్లకు ఇప్పడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు


మండిపడ్డ మంత్రి సీతక్క

3లో

### ఇప్పడే రిపేర్లు చేయడంలో

# ఆంతర్యం ఏమిటో

- కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్‌ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,**నవతరం**

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్

మిగతా 2లో

### ప్రారంభోత్సవానికి

## రెడీ అవుతున్న భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



విశాఖపట్నం,**నవతరం**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు

మిగతా 2లో

## రాయలసీమ ప్రాజెక్టులను చంపేసిన వైకాపా




- ఇప్పుడేమో మొసలి కన్నీరా
- ఎవరి హయాంలో ఎంత ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా?
- మంత్రి పయ్యావుల కేశవ్ సవాల్

2లో

# నవతరం' ఎఫెక్ట్: ఊట్లపల్లి అక్రమ కట్టడంపై నోటీసులు.. సెక్రటరీ 'రివర్స్' రాజకీయం

- ఊట్లపల్లి అక్రమ కట్టడంపై నవతరం గర్జన,నిద్రలేచిన అధికారులు నోటీసుల జారీ
- నోటీసులిచ్చినా ఆగని పనులు.. రూ. 68 వేల డీడీతో అక్రమం సక్రమమైపోతుందా?
- విలేకరిపై పాలకవర్గాన్ని ఉసిగొల్పుతున్న కార్యదర్శి.. తప్పు కప్పిపుచ్చుకునేందుకు కుట్రలు?
- టౌన్ ప్లానింగ్,సెట్ బ్యాక్ నిబంధనలు గాలికి యంత్రాంగం చర్యలు కంటి తుడుపేనా?




నవతరం ప్రతినిధి, ఖమ్మం భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం,ఊట్లపల్లిలో పంచాయతీ రాజ్ చట్టాన్ని అపహాస్యం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న భారీ అక్రమ కట్టడంపై 'నవతరం' పత్రిక గర్జించింది. ఈ కథనానికి స్పందించిన ఎంపీడీవో, ఎంపీఓలు నోటీసులు జారీ చేయించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అసలు సినిమా వేరేలా నడుస్తోంది. అక్రమాలను అడ్డుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శి, తప్పును ప్రశ్నించిన విలేకరిపైనే విషం చిమ్ముతూ, స్థానిక పాలకవర్గాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది.

ఎన్నికల ముందు నుంచే 'చీకటి' ఒప్పందాలు?: వాస్తవానికి ఈ భారీ భవన నిర్మాణం పంచాయతీ ఎన్నికలకు ముందే, సర్పంచులు లేని సమయంలో, కార్యదర్శులే ఇన్‌ఛార్జ్‌లుగా ఉన్న కాలంలోనే ప్రారంభమైంది. అప్పట్లో సర్వాధికారిగా ఉన్న సెక్రటరీ , ఈ జిం3 భవన యజమానితో ఎలాంటి 'అవగాహన' కుదుర్చుకున్నారో తెలియదు కానీ, కళ్లముందే పునాదులు పడి స్లాబులు లేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. సెక్రటరీ మౌనం వెనుక ఉన్న మర్మమేమిటో ఈ నిర్మాణం చూస్తుంటేనే అర్థమవుతోంది.

తప్పు కప్పిపుచ్చుకునేందుకు 'రివర్స్' అటాక్!: తాజాగా నోటీసులు ఇప్పించిన 'నవతరం' పత్రికపై సెక్రటరీ కక్ష గట్టినట్లు సమాచారం. తన వైఫల్యాన్ని ఒప్పుకోవాల్సింది పోయి, పాలకవర్గాన్ని మరియు సర్పంచ్‌ను పిలిపించి.. "ఈ రిపోర్టర్ మనందరి మీద బురద చల్లుతున్నాడు,ఇబ్బంది పెడుతున్నాడు" అంటూ రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. "నన్ను ట్రాన్స్ఫర్ చేస్తే మరో చోటికి వెళ్లి ఉద్యోగం చేసుకుంటాను, కానీ పరువు పోయేది మీకే కదా" అంటూ సెంటిమెంట్ అస్త్రాలను ప్రయోగిస్తూ, విలేకరిపై పాలకవర్గం తిరగబడేలా కుట్రలు పన్నుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

డీడీ కడితే అక్రమం సక్రమమైపోతుందా? యజమాని రూ. 68,000 ఆన్‌లైన్ ద్వారా డీడీ తీసినంత మాత్రాన ఈ నిర్మాణం చట్టబద్ధం కాదు. వాస్తవానికి ఇప్పుడే ఆ బిల్డింగును ఫ్రెష్ గా కడుతున్నట్టు డిడి తీశారా? లేట్ ఫైన్ తో డిడి తీశారా? అనే అనుమానాలకు తావిస్తోంది.

టౌన్ ప్లానింగ్ నిబంధనలు ఎక్కడ?: సెట్ బ్యాక్ వదలకుండా, ఇంజనీర్ ఆమోదించిన బ్లూ ప్రింట్ లేకుండా కట్టిన ఈ కట్టడానికి కేవలం 'లేట్ ఫైన్' కడితే సరిపోతుందా?

భద్రత ప్రశ్నార్థకం: స్ట్రక్చరల్ ఇంజనీర్ పర్యవేక్షణ లేని ఈ భవనం భవిష్యత్తులో కూలిపోతే, అప్పుడు ఈ డీడీలు ప్రాణాలు కాపాడతాయా?

సూటి ప్రశ్న: అక్రమాలను ఎండగట్టే విలేకరులపై కుట్రలు పన్నడం మాని, చట్టాన్ని అమలు చేయడంలో సెక్రటరీ శ్రద్ధ చూపిస్తే బాగుంటుంది. అక్రమ ఇసుకతో, అనుమతులు లేని ప్లాన్ తో కట్టిన ఈ భవనాన్ని తక్షణమే సీజ్ చేయాలి. విలేకరిని టార్గెట్ చేయాలని చూస్తే, అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల చిట్టాను బయటపెట్టడానికి 'నవతరం' వెనుకాడదు.

జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, విలేకరిపై కుట్రలు పన్నుతున్న సెక్రటరీ తీరుపై, మరియు ఆ అక్రమ కట్టడంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





09 Apr 2026 | Page 3
Source: https://epaper.navatharam.com

3 నవతరం నేటితరం కోసం...
గురువారం 9 ఏప్రిల్ 2026

## అధికారుల కళ్లుగప్పి కడుతున్నారా? లేక కాసులు కళ్లజూపి కడుతున్నారా?

- పంచాయతీ కార్యాలయానికే 'ఎదురు' నిలుస్తున్న అక్రమ కట్టడం
- ఊట్లపల్లిలో నిబంధనలు తుంగలో.. సెక్రటరీ మౌనం వెనుక మర్మమేమిటి?
- పంచాయతీరాజ్ చట్టానికి తూట్లు
- నాలుగు షట్టర్లు, మూడు అంతస్తులు, సున్నా అనుమతులు
- అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారిన ఊట్లపల్లి
- నోటీసులు ఇవ్వమంటే కాలయాపన ఎందుకు? అధికారులు తీరుపై స్థానికుల ఆగ్రహం

(నవతరం ప్రతినిధి): ఖమ్మం భద్రాద్రి జిల్లా చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. కానీ అశ్వారావుపేట మండలం ఊట్లపల్లిలో మాత్రం చట్టం 'నిద్రపోతోంది'. అది కూడా ఎక్కడో కాదు, సాక్షాత్తూ అధికార యంత్రాంగం నిత్యం కొలువుదీరే పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో. చట్టం చుట్టం అయిందా? అధికారులు రాకపోకలు సాగించే దారిలోనే ఇంత భారీ నిర్మాణం జరుగుతుంటే అది అధికారుల దృష్టికి రాలేదంటే నమశక్యంగా లేదు.ఇది అధికారుల అసమర్థతా ...

... వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లే ఈ భవనానికి ప్రాణవాయువు పోస్తున్నాయి. అక్రమ ఇసుకతో అక్రమ నిర్మాణం చేస్తున్నా, అటు రెవెన్యూ యంత్రాంగం గానీ, ఇటు పంచాయతీ అధికారులు గానీ చూసీచూడనట్లు ఉండటం చూస్తుంటే అధికారుల 'అలసత్వం' చంప చెల్లుమనేలా ఉంది. నియమ నిబంధనల ప్రకారం ఇసుక కొనుగోలుకు రసీదులు ఉండాలి. కానీ తెలంగాణలో ఆన్లైన్ ప్రక్రియ అందుబాటులో లేని సమయంలో ఈ బిల్డింగ్ నిర్మాణానికి వాడిన ఇసుక అంతా అక్రమ మార్గాల్లో తరలించిందేనని అని స్పష్టమవుతుంది.


నోటీసుల నాటకం.. అధికారుల పొంతన లేని సమాధానాలు

ఈ వ్యవహారంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), ఎంపీఓ (ఎంపీ ఓ)లను సంప్రదించగా, వారు "నోటీసులు జారీ చేయమని చెప్పాం" అని దాటవేస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశించినా, క్షేత్రస్థాయిలో సెక్రటరీ గారు ఎందుకు వెనకాడుతున్నారు? పైగా స్థానిక ప్రజాప్రతినిధులు "బ్లూ ప్రింట్ ఇస్తే ఫైన్ కట్టి క్రమబద్ధీకరించవచ్చు" అని సలహాలు ఇవ్వడం విడ్డూరం. తప్పు చేసిన తర్వాత జరిమానా కట్టి సర్దుబాటు చేసుకోవచ్చనే ధీమాతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారా? లేట్ ఫైన్ తో క్రమబద్ధీకరణ అని చెప్పడం అక్రమార్కులకు కొమ్ము ...


... కూలిపోయే ప్రమాదం నేల స్వభావాన్ని బట్టి పునాదులు వేయకపోవడం వల్ల భవనం ఒక పక్కకు ఒరగడం లేదా ఒక్కసారిగా కూలిపోవడం జరుగుతుంది. పర్యవేక్షణ లేకపోవడంతో సిమెంటు ఇనుము వంటి వస్తువుల నాణ్యత తగ్గి భవనం బలహీనపడుతుంది. భవన నిర్మాణానికి ఫైర్ ఎన్ఓసి తప్పనిసరి అనుమతులు లేని భవనాల్లో ఎగ్జిట్ పాయింట్లు ఉండవు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ...

... నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణం ప్రారంభించడం ఉత్తమం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి ఈ భారీ అక్రమ కట్టడాన్ని అడ్డుకోవాలని, విధి నిర్వహణలో విఫలమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్టిఈ 25% అమలుపై ప్రైవేట్ స్కూళ్ల లొసుగులు




- పేదలకు విద్య ఇంకా అందని ద్రాక్షే
- 1కిలోమీటర్ లోపు ప్రభుత్వ స్కూలు నిబంధన ప్రైవేటు స్కూళ్లకు వరం గా మారింది
- ప్రతి పేదవాడికి విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు కల్పించే ఆర్టిఈ చట్టాని నిరుగరుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు
- బిపిఎల్ లో ఉన్న ప్రతి విద్యార్థికి చదువుకునే హక్కు కల్పించాలి
- విద్యను వ్యాపారంగా కాకుండ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే తెలంగాణలో 100% అక్షరాస్యత సాధిస్తాం
- మహా ఎమ్ ఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ



కుత్బుల్లాపూర్, నవతరం: విద్యను ప్రతి చిన్నారి హక్కుగా గుర్తించిన విద్యాహక్కు చట్టం ఆర్ టి ఈ 2009 అమలులో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల లొసుగులు మరోసారి వెలుగులోకి వచ్చాయి. చట్టం ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ప్రవేశ స్థాయిలో 25 శాతం సీట్లను పేద, బలహీన వర్గాల పిల్లలకు కేటాయించాల్సి ఉన్నా, అనేక చోట్ల అది కాగితాలకే పరిమితమవుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్ర విద్యాశాఖ కూడా 6--14 ఏళ్ల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య రాజ్యాంగబద్ధ హక్కు అని స్పష్టం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ చట్టం ద్వారా ప్రతి ఏడాది లక్షలాది పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారు. మహారాష్ట్రలో ఈ ఏడాది 1,14,826 సీట్లు, గుజరాత్‌లో 84 వేలకుపైగా సీట్లు ఆర్ టి ఈ కింద అందుబాటులో ఉంచారు. అయితే, ప్రైవేట్ పాఠశాలలు చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని 1 కిలోమీటర్ లోపు ప్రభుత్వ స్కూలు నిబంధన ను చూపుతు సీట్లను తగ్గించి చూపడం, డాక్యుమెంట్ల పేరుతో తిరస్కరించడం, రీయింబర్స్‌మెంట్ ఆలస్యాన్ని సాకుగా చూపించడం వంటి పద్ధతులతో పేదలకు విద్యను దూరం చేస్తున్నాయని తల్లిదండ్రుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వం చెల్లించే రీయింబర్స్‌మెంట్ రేట్లు సంవత్సరాలుగా పెరగకపోవడంతో స్కూళ్లు బహిష్కరణ హెచ్చరికలు జారీ చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే 38 వేల దరఖాస్తులు వచ్చినప్పటికీ, రీయింబర్స్‌మెంట్ వివాదం కారణంగా ప్రవేశాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఆర్ టి ఈ 25% కోటా కేవలం కాగితాలపై ఉండకూడదని స్పష్టం చేస్తూ, రాష్ట్రాలు చట్టబద్ధ నియమాలు రూపొందించాలని ఆదేశించింది. సీట్ల పారదర్శకత, తిరస్కరణకు స్పష్టమైన కారణాలు, హెల్ప్‌డెస్క్‌లు, భాషా సౌలభ్యం వంటి అంశాలను తప్పనిసరి చేయాలని సూచించింది. ఆర్టిఈ 25% నిబంధనను బిపిఎల్, పేద కుటుంబాల పిల్లలకు నర్సరీ నుంచి 10వ తరగతి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ పెరుగుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమయానికి చెల్లించడం, సీట్లపై ఆన్‌లైన్ పారదర్శక వ్యవస్థ, ఉల్లంఘన చేసే కార్పొరేట్ స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యతగా విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. "పేదలకు నాణ్యమైన ప్రైవేట్ విద్య అందించడం దాతృత్వం కాదు.. రాజ్యాంగం కల్పించిన హక్కు" అనే భావనతో ఆర్ టి ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి.


మహా ఎమ్ఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ

# అక్రమ నిర్మాణాలను కూల్చివేయండి

**● నిద్రమత్తులో కుత్బుల్లాపూర్ జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులు**
**● నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోండి**
**● గాజులరామారం సర్కిల్ లో వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు**
**● సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోండి**

కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ జోన్ గాజులరామారం సర్కిల్ -- 57 లో రోజురోజుకూ వందల సంఖ్యలో పేరుకుపోతున్న అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు అందినకాడికి దండుకుంటూ తమ విధులను మర్చిపోతున్నారు. సర్కిల్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై పలు వార్తా పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురితమైనా నిమ్మకు నీరెత్తినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. రోడామేస్త్రి నగర్, షాపూర్ నగర్, జగద్గిరిగుట్ట, గాజులరామారం, భవాని నగర్, శిరిడీ హిల్స్, దేవేందర్ నగర్, మహదేవపురం, కైసర్ నగర్, మిథిలానగర్, అదిత్యనగర్, ఏరో నగర్.. ఇలా చెప్పుకుంటూ పోతే అక్రమ నిర్మాణాలు ఇక్కడ ఉన్నాయి అని రాసే కంటే ఎక్కడ లేవు అని ప్రశ్నిస్తే బాగుంటుందనిపిస్తుంది. ఇలా సర్కిల్ లోని ప్రతీ కాలనీ, గల్లీ లలో మున్సిపల్ చట్టాలను అతిక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అప్పుడప్పుడు ఫిర్యాదులకు స్పందిస్తున్న కొందరు అధికారులు కేవలం నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ లతో సరిపెడుతున్నారు. అందుకు ప్రధాన కారణం.. దొడ్డిదారిన చేస్తున్న కలెక్షన్లే నంటున్నారు విషయం తెలిసినవారు. అయినా కూడా ఏసీబీ దాడుల ఫలితం లేకుండా పోయింది. తద్వారా నిర్మాణదారుల ఇష్టానుసారం భవన నిర్మాణాలు వెలుస్తున్నాయి.

### దేవేందర్ నగర్లో.. జీరో నిర్మాణం

గాజులరామారం సర్కిల్ దేవేందర్ నగర్ ఎక్స్ రోడ్స్, పోచమ్మ బస్తీ లో మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా, పోచమ్మ బస్తీ బంద నవాజ్ మజీద్ సమీపంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మొయినుద్దీన్, కలాం అనే వ్యక్తులు టౌన్ ప్లానింగ్ అధికారులను భయాందోళనకు గురిచేస్తూ.. 60 గజాల నోటరీ పత్రాలతో 75 గజాల్లో సుమారు నాలుగు అంతస్తుల భవన నిర్మాణ అంచనాలతో పనులు మొదలుపెట్టారు. బస్తీవాసులను భయాందోళనకు గురి చేస్తూ.. బస్తీలో త్రీ ఫేజ్ కరెంటు పోల్ ను వేయనీయకుండా గొడవలకు దిగుతూ.. తాము యూపీ (ఉత్తర ప్రదేశ్) కి చెందినవారము, హత్యలు చేయడానికి కూడా వెనకాడము లాంటి పదజాలం వాడుతూ అటు టౌన్ ప్లానింగ్ అధికారులను, ఇటు విద్యుత్ శాఖ అధికారులను, ప్రశ్నించినవారిని భయపెట్టేలా వికృత చేష్టలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసే దిశగా పనులు కొనసాగిస్తున్నారు. ఇదంతా గమనిస్తున్న గల్లీ ప్రజలు మరో నయీం మఠా ఇక్కడ ప్రత్యక్షం అయిందా అన్నంత భయంలో బతుకు వెళ్లదీస్తున్నారు. ఒకవేళ ఇలాంటివారు ఇక్కడి బస్తీలో ఇంటి నిర్మాణం చేపడితే.. భవిష్యత్ లో లా అండ్ ఆర్డర్ సమస్యలు సైతం తలెత్తే అవకాశాలు ఉన్నాయంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న దేవేందర్ నగర్ లో ఇలాంటివారి నివాసం పలు సమస్యలకు కారణం అవుతుంది. అసలే ప్రభుత్వ భూమి, అందులో నాలుగు అంతస్తుల నిర్మాణం, దీనికి తోడు గూండాగిరి, వీరిపై ఎన్నో ఫిర్యాదులు.. అయినా కొనసాగుతున్న నిర్మాణం. దీనికి అడ్డుకట్ట పడేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదా..? అంటూ స్థానిక ప్రజలు పలు ప్రశ్నలు లేవనెత్తు తున్నారు. ఇదే విషయంపై బురాన్ అనే వ్యక్తి గత నెల 25 వ తారీఖున కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు. తన ఫిర్యాదులో చాలా చక్కగా విషయాన్ని తెలుపుతూ.. 'కలాం అనే వ్యక్తి తన సోదరుడితో కలిసి బంద నవాజ్ బస్తీలో త్రీ ఫేజ్ కరెంటు పోల్ ను వేయనీయకుండా అడ్డుకుంటున్నాడు. గలీజ్ మాటలు, భౌతిక దాడులతో భయాందోళన వాతావరణం కలిగిస్తున్నాడు. ఇదే సమయంలో ఒక అనుమతుల్లేని అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నాడు' అని.. విషయాన్ని తెలుసుకున్న స్థానిక టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులతో కలిసి నిర్మాణాన్ని పరీక్షించేందుకు వెళ్ళగా అడ్డుకున్న నిర్మాణదారులు కలాం, మొయిన్ తమ మద్దతుదారులతో కలిసి తీవ్ర పదజాలంతో దూషిస్తూ ఒక దశలో భౌతిక దాడులకు పాల్పడే ప్రయత్నం చేశారు. సదరు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

### ఇదే నిర్మాణం పై మరో ఫిర్యాదు.. !

దేవేందర్ నగర్ లోని బంద నవాజ్ మజీద్ కు దగ్గర బస్తీలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ భూమిలో 60 గజాల నోటరీ పత్రాలతో 75 గజాల్లో నాలుగంతస్తుల ప్రపోజల్ తో కొనసాగిస్తున్న ఇల్లీగల్ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని శేక్ ఆమెర్ అలీ అనే వ్యక్తి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ నెల 7 న మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. '60 గజాల నోటరీ పత్రాలతో 75 గజాల ప్రభుత్వ భూమిలో నిర్మాణం కొనసాగిస్తూ.. బస్తీవాసులను భయాందోళనకు గురిచేస్తూ.. కొనసాగిస్తున్న ఇల్లీగల్ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలి' అని ఫిర్యాదు సారాంశం. అయినా ఇప్పటికీ చర్యలు శూన్యంగానే మిగిలిపోయాయి. ఒకవైపు ఫిర్యాదులు.. మరోవైపు బెదిరింపులు.. చట్టం తనపని తాను చేసుకుపోతుందా.. గూండాగిరి చేస్తూ, అక్రమ నిర్మాణం చేపట్టిన యూపీవాలా తన నిర్మాణాన్ని సక్రమం చేస్తాడా..? అంటూ ఫిర్యాదుదారులు, స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

> సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్ గాజులరామారం సర్కిల్ -57 లో విచ్చలవిడిగా అక్రమనిర్మాణాలు కొనసాగిస్తున్నారు ఇక్కడి భవన నిర్మాణదారులు. టీజీ బీ పాస్, మున్సిపల్ చట్టాలను ఉల్లంఘించి ఇష్టానురీతిగా నిర్మాణాలు చేసుకుంటున్నారు అక్రమార్కులు. గాజులరామారం సర్కిల్ లో ప్రభుత్వ భూములు ఆక్రమించి కొందరు, ఎలాంటి అనుమతులు పొందకుండా మరికొందరు భవన నిర్మాణాలు చేస్తుంటే.. అందినకాడికి దండుకుంటూ మౌనం వహిస్తున్నారు ఇక్కడి అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులు. అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన అధికారులే.. దొడ్డిదారిన నిర్మాణదారులకు సహకరిస్తుంటే.. చట్టాలు ఎలా అమలవుతాయని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నవాడికి ఒకలా.. లేనివాడికి ఒకలా.. చట్టాలు వర్తిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై పలు ఫిర్యాదులు వెల్లువెత్తినా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు సంబంధిత అధికారులు.




### నో రెస్పాన్స్.. నో యాక్షన్.. ఓన్లీ కలెక్షన్..


గాజులరామారం సర్కిల్ లో వెలుస్తున్న ఏ ఒక్క నిర్మాణంపై కూడా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్న దాఖలాలు చరిత్రలో లేవు. ఓవైపు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో నిర్మాణాలు కొనసాగిస్తున్న మన్నూబామ్ కనస్ట్రక్షన్స్ లాంటి నిర్మాణదారులపై ఇప్పటికే పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందినా కూడా గత బంగారు తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రజాపాలన ప్రభుత్వం దాకా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నారంటూ సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగంలోకి దిగిన హైడ్రా ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. విధి నిర్వహణ కంటే.. సైడ్ ఇన్కమ్ పైనే మక్కువ ఎక్కువగా ఉందంటున్నారు ఫిర్యాదుదారులు. కైసర్ నగర్ లోని జేఎస్ బేకరీ వెనకాల అక్రమ నిర్మాణం చేపడుతున్నారని సయ్యద్ షఫీ అనే వ్యక్తి ఫిబ్రవరి 28 న ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేస్తున్నాడు ఫిర్యాదుదారుడు. నామమాత్రపు నోటీసులు జారీ చేస్తూ.. అందినకాడికి దండుకుని అటువైపు వెళ్లడమే మర్చిపోతున్నారు స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు.

### భవాని నగర్ లో బడా బిల్డింగ్..

గాజులరామారం సర్కిల్ -- 57 గాజులరామారం విలేజ్ భవాని నగర్ రోడ్ నంబర్ 3 లో ఎలాంటి అనుమతులు లేకుండా అయిదు అంతస్తుల భవన నిర్మాణం కొనసాగిస్తున్నాడు అనిల్ అనే నిర్మాణదారుడు. ఒకవైపు బహుళ అంతస్తుల భవన నిర్మాణం.. మరోవైపు విలేకరినంటూ బెదిరింపులు.. ఏదో ఒక మీడియా ఐడీ కార్డు చూపుతూ ప్రశ్నించిన అసలు జర్నలిస్టులను, మున్సిపల్ అధికారులను బెదిరిస్తూ.. తన అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేస్తున్నాడు సదరు నిర్మాణదారుడు. ఇదే విషయం పై గత నెలరోజుల క్రితం ఒక రకమైన గందరగోళ వాతావరణం క్రియేట్ చేశాడు అనిల్. ఎలాంటి మీడియా సంస్థలలో పనిచేయకుండా, ఏ రకమైన జర్నలిస్ట్ యూనియన్ లో సభ్యత్వం తీసుకోకుండా.. కేవలం భవన నిర్మాణం కొరకే అక్రమంగా జర్నలిస్ట్ నని చెప్పుకుంటూ తన పబ్బం గడుపుకుంటున్న నకిలీ విలేకరి అనిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు వర్కింగ్ జర్నలిస్ట్ లు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ చట్టాలకు విరుద్ధంగా చేపట్టిన సదరు అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఇంతలా, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ చట్టాలకు తూట్లు పొడుస్తున్న అక్రమనిర్మాణాలపై స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని మండిపడుతున్నారు ఇక్కడి జనం. ఇకనైనా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ స్పందించి, అవినీతి కూపంలో కూరుకుపోయిన లంచగొండి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఫిర్యాదుదారులు.



గాజులరామారం విలేజ్ భవాని నగర్ 262 లో బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణం



కైసర్ నగర్లో జీరో అనుమతుల భవన నిర్మాణం


Date:- 25/03/2026

To Deputy Commi'nisor
The ~~Respected Sir/Madam~~ Cercle -57 GaJula Ramaram
Gajularamaram

**Subject: Complaint regarding obstruction to three-phase electricity connection and threatening behaviour**

**Area:** Banda Nawaz Basti, Devender Nagar, Market Galli Road, Opposite MRO Office
(House numbers starting from 01-113/1/576 in this lane)

Respected Sir/Madam,

We would like to bring to your kind notice a serious issue in our locality regarding the installation of a three-phase electricity connection.

A person named Kalam and his brother are not allowing the concerned officials or workers to proceed with the connection work. They are threatening and scaring the people who visit the area to discuss or carry out the installation. There have also been instances where he has behaved violently and physically assaulted individuals.

Further, the same person is constructing a house which appears to be illegal and is causing obstruction and inconvenience to the residents of the locality. He is also threatening residents and not allowing the government electricity pole to be installed in the galli (lane).

Due to this situation, residents are facing difficulty in getting essential electricity services and are also feeling unsafe.

We kindly request you to look into this matter at the earliest, take necessary action against the individuals involved, and ensure that the three-phase electricity connection and pole installation work is completed without any further obstruction.

Thanking you.

Sincerely,


Buran 8328005782

Office of The Dy. Commissioner OUTWARD No. Date: 25/3/26 Gajularamaram Circle, Q.P. Zone, CMC



దేవేందర్ నగర్ బంద నవాజ్ మజీద్ సమీపంలో జీరో అనుమతుల నిర్మాణం



అక్రమ నిర్మాణంపై చర్యలేవి...?

అక్రమనిర్మాణానికి అడ్డుకట్ట పడేనా...?


అక్రమనిర్మాణానికి అడ్డుకట్ట పడేనా...?

● జీరో పర్మిషన్ తో భవన నిర్మాణం
● ప్రభుత్వ భూమిలో అనుమతులతో పనేంటంటున్న నిర్మాణదారుడు
● సర్కిల్ - 57 లో రెచ్చిపోతున్న





07/04/2026

To

The Deputy Commissioner

GHMC, Gajularamaram Circle-567

Hyderabad

Subject: Complaint regarding alleged encroachment and unauthorized construction in Devender Nagar, Pochamma Basti

Respected Sir/Madam,

This is to bring to your kind notice that a person residing in Devender Nagar, Pochamma Basti, near Banda Nawaz Masjid, is constructing a building on a plot claimed to be 75 square yards.

However, according to the actual plot size known to local residents, the original extent of the plot is only 60 square yards. It appears that an additional 15 square yards has been encroached upon during the ongoing construction.

This matter needs immediate attention, as such unauthorized occupation may affect neighboring properties and land rights. A prompt site inspection and necessary action are requested to stop any illegal construction and protect the missing 15 square yards.

It is requested that GHMC kindly verify the plot dimensions, examine the legality of the construction, and take immediate action as per law.

Kindly treat this matter as urgent.

Yours faithfully,

Concerned Resident

Devender Nagar / Pochamma Basti

Hyderabad

Shiek Amer Ali

7287860402

# ఎండలు మండుతున్నా మేలుకోని యంత్రాంగం

- అశ్వరావుపేటలో 'భారతి' చాటుకున్న మానవత్వం
- కేసప్పగూడెంలో చలివేంద్రం ఏర్పాటు బాటసారుల
- దాహార్తిని తీరుస్తున్న కార్యదర్శి చొరవ

(నవతరం ప్రతినిధి): అశ్వరావుపేట మండల ప్రతినిధి ప్రభాకర్‌భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా భానుడు భగభగమంటున్నాడు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అల్లాడిపోతున్నారు. సామాన్యులు, బాటసారులు, చిరువ్యాపారులు గొంతు తడుపుకోవడానికి గుక్కెడు మంచినీళ్లు దొరకక అవస్థలు పడుతున్నారు. జిల్లా యంత్రాంగం ఆదేశాలు ఉన్నప్పటికీ, అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఇప్పటివరకు ఎక్కడా అధికారికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కేశప్పగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి సోడెం భారతి తన విలక్షణతను చాటుకున్నారు. అందరికంటే ముందుగా స్పందించి గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారుల పాలిట ఆపద్బాంధవిగా నిలిచారు.

ఎడారిని తలపిస్తున్న రహదారులు

ప్రస్తుతం ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. ఉదయం 10 గంటలకే బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. ముఖ్యంగా గ్రామాల గుండా ప్రయాణించే వాహనదారులు, నిత్యావసరాల కోసం ఊళ్ల వెంట తిరిగే చిరువ్యాపారులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఇతర పంచాయతీలు ఇంకా ప్రణాళికల దశలోనే ఉండగా, కేసప్పగూడెంలో మాత్రం కార్యదర్శి చొరవతో చలివేంద్రం అందుబాటులోకి రావడం విశేషం.ముందస్తు ఆలోచన.. ఆదర్శవంతమైన సేవ పరిస్థితి తీవ్రతను ముందే ఊహించిన సెక్రటరీ సోడెం భారతి, పంచాయతీ సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయించారు.

చల్లని నీరు: నిత్యం తాజా నీటిని నింపుతూ బాటసారులకు అందుబాటులో ఉంచుతున్నారు.

అందరికీ ఊరట: రహదారిపై వెళ్లే ప్రయాణికులు, కూలీలు, చిరు వ్యాపారులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకుంటూ ఊరట పొందుతున్నారు.

"ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో ప్రజల ఇబ్బందులను గమనించాం. పై అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కేసప్పగూడెంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ప్రతి ఒక్కరూ దీనిని



సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం."
సోడెం భారతి, కేసప్పగూడెం పంచాయతీ కార్యదర్శి

మిగతా పంచాయతీలకు స్ఫూర్తి

అశ్వరావుపేట మండల వ్యాప్తంగా ఎక్కడా చలివేంద్రాలు లేని సమయంలో, కేసప్పగూడెం పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. కనీసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మండల కేంద్రంతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన భారతిని గ్రామస్తులు మరియు ప్రయాణికులు అభినందిస్తున్నారు.లిలి

# సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్, నవతరం: ఎల్ఓసి, ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎన్ఎల్బి నగర్ కి చెందిన కిషోర్ కుమార్ కు రెండు లక్షల యాభైవేల ఎల్ఓసి తో పాటు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న యాస్మిన్ బేగం, వక్క సునీత, అడక్కని సోని, జెషిత లకు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ చెక్కులను మొత్తంగా నాలుగు లక్షల యాభైవేల రూపాయలు విలువైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది మధ్యతరగతి నిరుపేద ప్రజలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన









సంక్షేమ పథకాలు అర్హులందరికీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో విద్యార్థిని హత్య

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి సవిత**
**నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిక**

అమరావతి,ఏప్రిల్10 కడప జిల్లాలో విద్యార్థిని హత్య కేసు ఉదంతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఓ బాలికను ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా గొంతు కోసి హతమార్చడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమపేరుతో బాలికను హత్య చేశాడని తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యారు. విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన బాలిక హత్యకు గురికావడం మనసును కలిచివేస్తోందని చెప్పారు. బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ఇంకెవరూ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి మంత్రి సవిత భరోసా కల్పించారు. నిందితుడు ఎంతటి వాడైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మహిళలు, బాలికల పట్ల ఉన్మాదుల్లా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. మహిళలపై సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని ఆగ్రహించారు. కూటమిది మహిళా పక్షపాత ప్రభుత్వమని అన్నారు. యువత బాధ్యతతో మెలగాలని.. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మగ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఘటన కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఈరోజు జరిగింది. ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్, అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేధించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు.

ఆమె నిరాకరించడంతో గొంతు కోసి మరీ దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం గంటల వ్యవధిలోనే నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

<u>తల్లీకూతుళ్ల హత్య కేసులో పురోగతి</u>

<u>భర్తే వారిని స్విమ్మింగ్ పూల్‌లో తోసేసి హత్య</u>

<u>ఆడపిల్లలు పుడుతున్నారని హత్యకు పన్నాగం</u>

వరంగల్,ఏప్రిల్10రాష్ట్రంలో సంచలనం సృష్టించిన తల్లీకూతుళ్ల హత్య కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో భర్తతో పాటు పదిమంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు డాక్టర్లు బాల్నె పూర్ణిమ, ఎస్.రవళి పరారీలో ఉన్నారు. ఐనవోలు మండలం పున్నేలులో ఈనెల 1న భార్య, ఇద్దరు కూతుళ్లను భర్త స్విమ్మింగ్ పూల్‌లో నెట్టేసి చంపేసిన ఘటన సంచలనం రేపింది. భార్యకు ఆడపిల్లలే పుడుతున్నారని భర్త అజారుద్దీన్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.అప్పటికే భార్య ఫరహాత్ గర్భవతి. ఫరహాత్‌కు గతంలోనూ రెండు అబార్షన్లు చేయించాడు అజారుద్దీన్. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లీకూతళ్ల హత్యకు సహకరించిన కుటుంబ సభ్యులతో పాటు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన సిబ్బంది, అబార్షన్లు చేసిన డాక్టర్లను నిందితులుగా తేల్చారు. కొడుకే పుట్టాలన్న కోరికతో నిందితుడు అజారుద్దీన్.. భార్య, ఇద్దరు కూతుళ్లను చంపేశాడని సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. అప్పటికే భార్యకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి రెండు అబార్షన్లు చేయించాడని..
మరోసారి భార్య ఫరహాత్ గర్భం దాల్చడంతో ఆమెకు మళ్లీ ఆడపిల్లే పుడుతుందన్న భయంతో చంపేసినట్లు వివరించారు. ఓ బాలికను వివాహం చేసుకోవాలని అనుకున్నాడని.. పథకం ప్రకారమే భార్య, పిల్లలను తన స్విమ్మింగ్ పూల్‌కు తీసుకెళ్లి నీళ్లలో ముంచి చంపేసినట్లు చెప్పారు. అయితే.. అనుమానాస్పద మృతిగా నమోదైన ఈ కేసులో.. సెక్షన్లను మార్చి నిందితులకు కఠిన శిక్షపడేలా చేస్తామని తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తామన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేసిన వారిపై గతంలోనూ కేసులున్నాయని సీపీ పేర్కొన్నారు.

## ఎసి వాటర్ పడడంపై గొడవ

- అన్నా చెల్లెళ్లపై తండ్రీకొడుకుల దాడి
- బ్లేడ్‌తో దాడిచేయడంతో గాయాలు..ఆస్పత్రికి తరలింపు

కాకినాడ,ఏప్రిల్10 చిన్న విషయాలకే ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటనలు ఎన్నో చూశాం. కూర్చుని మాట్లాడుకోవాల్సిన విషయాల్లో కూడా కత్తులు, రాడ్లతో దాడులకు తెగబడుతున్నారు.ఈ ఘటనల్లో కొందరు గాయాలపాలై బయటపడుతుండగా.. మరికొందరు ఏకంగా ప్రాణాలే కోల్పోతున్న పరిస్థితి. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏసీ వాటర్ విషయంపై తలెత్తిన చిన్న వివాదం.. దాడిగా మారి.. ఇద్దరిని తీవ్ర గాయాలపాలయ్యేలా చేసింది. జగ్గంపేట మండలం నెహ్రూ కాలనీలో ఓ ఇంటి వాకిలిలో ఏసీ నుంచి వచ్చే వాటర్ పడుతుందన్న కారణంగా పక్కంటి మహిళ, ఆమె అన్నపై తండ్రీకొడుకులు దారుణాని కి పాల్పడ్డారు. అన్నాచెల్లెలిపై బ్లేడ్‌తో దాడి చేయడంతో వారు గాయపడ్డారు. మొదట ఈ వివాదం చిన్నగా మొదలైనప్పటికీ తరువాత చిలికి చిలికి గాలివానగా మారింది.

ఆగ్రహంతో తండ్రీకొడుకులు కలిసి పక్కంటి మహిళ, ఆమె అన్నపై బ్లేడ్‌తో విచాక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ తీవ్ర గాయాలవడంతో వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరికీ వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తండ్రీకొడుకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీ వాటర్ విషయంలో తండ్రీకొడుకులు ప్రవర్తించిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## మరోమారు షాకిచ్చిన పసిడి ధర

ఏకంగా రూ.1,520 పెరుగుదల




న్యూఢిల్లీ,ఏప్రిల్10 పసిడి ప్రియులకు మరోసారి షాకిస్తూ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడి పరుగు కొనసాగుతోంది. తాజాగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ.1,520 పెరగడంతో, ప్రస్తుతం రూ.1,53,000 మార్కుకు చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర కూడా రూ.1,400 మేర ఎగబాకి, 10 గ్రాముల ధర రూ.1,40,250 వద్ద కొనసాగుతోంది. పసిడితో పాటే వెండి కూడా అదే స్థాయిలో దూసుకుపోతోంది. కిలో వెండి ధరపై ఏకంగా రూ.5,000 పెరగడంతో ప్రస్తుత ధర రూ.2,65,000కి చేరింది. వరుసగా పెరుగుతున్న ఈ ధరలతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పాముకాటులో బాలిక మృతి

ఆస్పత్రికి తరలించే లోపే హరీమన్న ప్రాణం

కాకినాడ,ఏప్రిల్10 యు.కొత్తపల్లి మండలం పొన్నాడ శివారు కోనపాపపేటలో విషాద ఘటన చోటు చేసుకుంది. పాము కాటుకు గురై చప్పా దీపిక(13) అనే బాలిక మృతి చెందింది. ఇంట్లో మంచం మీద నిద్రిస్తుండగా రాత్రి 2.30 సమయంలో బాలికను త్రాచుపాము కరిచింది. ఎలుక కరిచిందని భావించి తల్లి మల్లీశ్వరికి చెప్పగా ఉదయం ఆసుపత్రికి వెళ్ళి ఇంజెక్షన్ చేయిద్దామని చెప్పడంతో మరలా బాలిక నిద్రించింది. అయితే తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇబ్బందిగా ఉందని బాలిక చెప్పడంతో ఆసుపత్రికి తీసుకెల్దామని బంధువులను పిలిచింది. అప్పటికే బాలికకు నోటి వెంట నురగలు రావడంతో అంబులెన్స్‌కు కుటుంబసభ్యులు సమాచారం అందించారు. ఆసుపత్రిలో వివరాల కోసమని ఆధార్ కార్డు వెతుకుతుండగా మంచం పక్కనే తాచుపాము కనిపించడంతో కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. పాము కరిచిందని నిర్ధారించుకుని హుటాహుటిన బాలికను ఆస్పత్రికి తరలించాలని భావించగా.. అంబులెన్స్ వచ్చేలోపే పరిస్థితి విషమించడంతో దీపిక ప్రాణాలు కోల్పోయింది. ఇటీవలే కోనపాపపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి పరీక్షలు రాసి తొమ్మిదో తరగతిలోకి దీపిక ప్రవేశించింది. బాలిక మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ప్రేమజంట ఆత్మహత్య

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

పల్నాడు,ఏప్రిల్10 కొండవీడు కోటలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమజంట పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతీ, యువకుడు ప్రేమించుకోగా.. వారి ప్రేమను పెద్దలు నిరాకరించారు. యువతికి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. దీంతో ఆమె తీవ్రంగా మనస్తాపానికి గురైంది. పెళ్లి అయిన తర్వాత కూడా ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక... భర్తను వదిలేసి ప్రేమికుడి వద్దకు వచ్చేసిందా యువతి. ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నప్పటికీ పెద్దలు తమ వివాహాన్ని అంగీకరించరని భావించిన ప్రేమజంట కఠిన నిర్ణయం తీసుకుంది.
ప్రయత్నించారు. వెంటనే గమనించిన స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోయారు. వీరిద్దరూ గుంటూరుకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ జంట మృతిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com